పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుటలో యుటిఎఫ్ ముందంజలో ఉంటుంది



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 7:**
ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుటలో యుటిఎఫ్ ముందంజలో ఉంటుందని బాపట్ల జిల్లా యుటిఎఫ్ కోశాధికారి ఎం. వెంకటేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం కర్లపాలెం మండల యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం అధ్యక్షులు బి.వి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా ఉంటూ, సమాజంలో సామాజిక స్పృహను కల్పిస్తూ విద్యను అందిస్తున్న ఉపాధ్యాయ సంఘం యుటిఎఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ ప్రతినిధులు వైవి నారాయణ, బివి శ్రీనివాస్, జి శ్రీనివాసరావు, ఈ పోలీసు రావు, పి బాబుజి రెడ్డి, ఎం గణపతి రెడ్డి, కే.విమలమ్మ, బి రాజేష్ , భాష తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే తలమానికంగా సుపరిపాలన ఏకైక లక్ష్యం - ఎమ్మెల్యే నరేంద్ర వర్మ





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 7**
కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని బాపట్ల పట్టణంలోని 29,28,26 వార్డులలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు నిర్వహించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే వివరించారు.కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన సూపర్ సిక్స్ పథకాల పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు.ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు దృష్టికి తీసుకువచ్చారు ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకి ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి ఇంట్లో వెలుగులు నింపేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు.గత వైసీపీ ప్రభుత్వం బాధ్యతా సాహిత్యంగా వ్యవహరించడం వల్లే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని దాని నుంచి బయట పడేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి ఎనలేదన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న కూడా తల్లికి వందన అమలు చేశాము, దేశంలో ఎక్కడా లేనివిధంగా పెన్షన్లు ఇస్తున్నాం,ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నాం, అన్న క్యాంటీన్ ప్రారంభించాం ఆర్థిక వనరులు సమకూర్చుకొని అహర్నిశలు కష్టపడి కూటమి ప్రభుత్వం అద్భుతమైన కార్యక్రమాలు చేస్తుందని తెలియజేశారు. బాపట్ల నియోజకవర్గాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని,నిరుపేద లేని సమాజ స్థాపనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అని ఉద్ఘాటించారు. పి4 విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెట్టి పేదలను ఆదుకునే దిశగా కూటమి ప్రభుత్వం ముందుగు సాగుతోందని స్థానిక ప్రజలకు తెలియజేసారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా చూస్తూ రాష్ట్ర రాజధాని,పోలవరం ప్రాజెక్ట్ కు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో ఎన్డిఏ సర్కారు పనిచేస్తోందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్ ఛార్జ్ మందపాటి ఆంద్రెయ, యూనిట్ ఇన్ ఛార్జ్ చాపా సోమయ్య, పట్టణ వైస్ ప్రెసిడెంట్ బూర్లె రామ సుబ్బారావు, 29వ వార్డు ప్రెసిడెంట్ పులి శ్రీనివాసరావు,28వ వార్డు ప్రెసిడెంట్ కొత్రా జానకిరామయ్య,27వ వార్డు ప్రెసిడెంట్ చాపా ప్రశాంత్ , క్లస్టర్ యూనిట్ , బూత్ ఇన్ ఛార్జ్ లు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 7**
మండల కేంద్రమైన భట్టిప్రోలు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం మండల పరిధిలోని గ్రామాల అన్నింటిలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని సబ్ స్టేషన్ ఏఈ ఎం శాంత కుమారి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేపల్లె నుండి భట్టిప్రోలు వరకు ఉన్న విద్యుత్ మెయిన్ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఆమె తెలిపారు. ఈ అసౌకర్యాన్ని ప్రజలు, వినియోగదారులు తెలుసుకొని సహకరించవలసిందిగా ఆమె కోరారు.



## ఇసుక అక్రమ రవాణాపై ఎస్సై ఫోకస్




**వేటపాలెం,పెన్ పవర్,జూలై 07**
ఇసుక అక్రమ రవాణా నిరోధమే లక్ష్యంగా వేటపాలెం ఎస్సై జనార్ధన్ నిరంతరం దాడులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం దేశాయిపేటలో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్ ను ఆయన పట్టుకున్నారు. ఇసుక లోడ్తో సహా ట్రాక్టర్ ను స్టేషన్ కు తరలించి డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.దాడులలో పట్టుబడే వారితో పాటు, వారిచేత ఇసుక అక్రమ రవాణా చేయిస్తున్న వారిపైనా కేసులు పెడతామన్నారు.

## నియోజకవర్గ స్థాయి పోటీలలో విజేతలకు బహుమతుల ప్రధానం



**వేటపాలెం, పెన్ పవర్, జులై 07**
శనివారం తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా "పిల్లల విద్యలో తల్లి పాత్ర " అనే అంశంపై చీరాల నియోజకవర్గస్థాయిలో ఎన్ఆర్ అండ్ పిఎం మున్సిపల్ హైస్కూల్లో వివిధ పోటీలు నిర్వహించారు. వేటపాలెం జడ్పీ హైస్కూల్ లో 9వ తరగతికి చెందిన కె. షణ్ముఖప్రియ వ్యాసరచన విభాగంలోనూ, 8వ తరగతికి చెందిన కె.రాము పాటలు పాడటం పోటీలలో ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా సోమవారం ప్రార్థన సమయంలో ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని వారికి బహుమతులు అందజేశారు. పాటల పాడటంలో శిక్షణ ఇచ్చిన మ్యూజిక్ టీచర్ ఎం నాగ సునీత ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అను ఫ్రెండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో,సోషల్ మీడియా మిత్రులు కలుసుకోవడం

### - అను నిర్వాహకురాలు

**పెన్ పవర్, గుంటూరు, జులై.7**
జులై 13 వ తేదీ ఆదివారం గుంటూరు లోని అమరావతి రోడ్డులో ఆలా హాస్పిటల్ పక్కన ఉన్నటు వంటి తన్విక ఫంక్షన్ హాల్లో జరుగు సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి అనేక మంది సోషల్ మీడియా మిత్రులు కలుసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమం అను ఫ్రెండ్స్ గ్రూప్ నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు పట్టణ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు నసీర్ అహ్మద్ మా ఆహ్వానాన్ని మన్నించి ఆ రోజు హాజరవుతారు. అను గ్రూపు నిర్వాహకురాలు అను వివరించారు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఆసక్తిగల వారు ముందుగా ఈ నెంబర్ నీ సంప్రదించండి 7013654273.



## పేటలో కోర్టు భవన నిర్మాణానికి స్థల పరిశీలన:ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 07:**
పట్టణంలో నూతన కోర్టు భవన నిర్మాణానికి అనువైన స్థలాల కోసం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలన జరిపారు. ప్రస్తుతం కోర్టు అద్దె భవనంలో కొనసాగుతున్న నేపథ్యంలో, సొంత భవనం నిర్మించుకోవడానికి ప్రభుత్వం నుంచి స్థలం కేటాయించాలని న్యాయవాదులు కోరుతున్నారు.ఈ మేరకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, కమిషనర్ శ్రీహరి, మరియు న్యాయవాదులతో కూడిన బృందం పట్టణంలోని పలు ప్రాంతాల్లో గల స్థలాలను పరిశీలించింది. ముఖ్యంగా, ఎన్ఆర్టీ రోడ్డులోని గంగమ్మ తల్లి దేవస్థానం సమీపంలో ఉన్న స్థలాన్ని వారు పరిశీలించారు. ప్రభుత్వం స్థలం కేటాయిస్తే కోర్టుకు సొంత భవనాన్ని నిర్మిస్తామని న్యాయవాదులు తెలిపారు.

## పట్టణంలోని ఇంట్లో భారీ చోరీ

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 07:**
పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ హైస్కూల్ సమీపంలో నివసించే ఇమ్మడి కృష్ణ చైతన్య ఇంట్లో జరిగిన చోరీ ఇంట్లో లక్షల రూపాయల నగదు, బంగారం, వెండి, పట్టు చీరలు చోరీ కి గురైనట్లు బాధితులు తెలిపారు.బాధితుడు కృష్ణ చైతన్య తెలిపిన వివరాల ప్రకారం, వారి కుటుంబ సభ్యులందరూ శనివారం రాత్రి ఇంటికి తాళాలు వేసి అవని గడ్డకు వెళ్లారు. ఈరోజు ఉదయం తిరిగి వచ్చి చూడగా, ఇంటి తాళాలు, తలుపులు పగలగొట్టి ఉండటంతో పాటు ఇల్లంతా చిందరవందరగా ఉందని గుర్తించి షాక్ కు గురయ్యారు. దొంగలు ఇంట్లో నుంచి సుమారు రూ. 2.75 లక్షల నగదు, దాదాపు 70 గ్రాముల బంగారం, 3 కిలోల వెండి, మరియు సుమారు 40 పట్టు చీరలను అపహరించుకు పోయినట్లు కృష్ణ చైతన్య పోలీసులకు తెలిపారు. ఈ సంఘటనపై బాధితులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.



## ఏడుకొండలు మృతి పార్టీకి తీరని లోటు





**బెల్లంకొండ జులై 7 పెన్ పవర్**
బెల్లంకొండ మండలంలోని వెంకటాయపాలెం గ్రామానికి చెందిన మెరుగు ఏడుకొండలు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. అనంతరం గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు . సోమవారం మృతి చెందడంతో. పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. మట్టి ఖర్చుల నిమిత్తం 10000 రూపాయలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.వెంకటాయపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ అంటే విధేయుడుగా క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పనిచేసేవాడని పేర్కొన్నారు. దూర ప్రాంతమైన కూడా. పార్టీ పిలుపునిచే ప్రతి కార్యక్రమానికి హాజరవుతూ. ఉండేవాడన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు. ఏడుకొండల్ని అనేక విధాలుగా ఇబ్బందులు గురిచేసిన. ఎక్కడ భయపడకుండా ఎవరికి లొంగకుండా. పార్టీ జెండా పట్టుకొని పనిచేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఇలాంటి తెలుగుదేశం పార్టీ కరుడుగట్టిన వ్యక్తి కోల్పోవడం పార్టీకి ఎంతో తీరనిలోటని అన్నారు. ఆయన ఎక్కడ ఉన్న ఆత్మ శాంతించాలని. తెలుగుదేశం పార్టీ ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ ఆదదండలు ఉంటుందని సూచించారు. కొద్ది రోజుల్లో ఆ కుటుంబానికి పార్టీ తరఫున ఒక భరోసాను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి మస్తాన్ షరీఫ్. మండల పార్టీ అధ్యక్షుడు నల్ల మేకల లక్ష్మీనారాయణ. అక్కల వెంకటరామిరెడ్డి. నియోజకవర్గ ఎస్ఎస్ఎల్ నాయకుడు వర్ల వెంకటేశ్వర్లు. బెల్లంకొండ గ్రామ సర్పంచి సముద్రం. వెంకటాయపాలెం గ్రామ సర్పంచ్ శ్రీను నాయక్ శ్రీరామ్ మూర్తి. తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మీరునిజంగా దళితులేనా

## మాజీ మంత్రి శైలజానాథ్- రాచకొండ లక్ష్మయ్య.

**పెన్ పవర్, గుంటూరు, జులై 7**
అయ్య మాజీ మంత్రిసాకే శైలజానాథ్ గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో బడుగు బలహీన వర్గాల పైన దాడులు,హత్యలు, దళిత ఆడబిడ్డల పైన అత్యాచారాలు , ఇళ్ల పట్టాల పేరుతో బడుగు బలహీన వర్గాల భూములు దౌర్జన్యంగా లాగేసుకోడాలు, తెలుగుదేశం పార్టీ కి మద్దతు ఇచ్చారు అనే కారణంతో 200 వందల దళిత కుటుంబాలను ఊరినుండి వెలియటము, దళిత వైద్యులు డాక్టర్. సుధాకర్ మరణానికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కారణం ఐన నాడు, దళిత వైద్యుడు డాక్టర్ . అచ్చెన్న మీ జగన్మోహన్ రెడ్డి స్వంత జిల్లా కడపలో హత్యకు గురయిన నాడు, రాజదాని నిర్మాణం కోసం భూములిచ్చిన 38 శాతం దళిత రైతులకు గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్యాయం చేసిన నాడు మౌనంగా ఉన్న మీరు నేడు దళితుల పైన అంత ప్రేమ ఒలకబోస్తూ ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ని విమర్శింస్తున్న మిమ్మల్ని చూస్తూంటే అసలు మీరు దళితులేనా అనే అనుమానం బడుగు బలహీన వర్గాలకు కలుగుతుంది శైలజానాథ్ ఒక దళిత వృద్ధుడు జగన్మోహన్ రెడ్డి ప్రయాణిస్తున్న కారుకిందపడి త్రీవ్రంగా గాయపడితే గాయడిన దళిత వృద్ధుడిని ఆసుపత్రిలో చేరిపించాలి , తన కారు కిందపడి గాయపడి దళిత వృద్ధుడికి వైద్యసహాయం అందించి సహాయం చేయాలి అనే ఆలోచన లేకుండా తన కారు కింద పడిన దళిత వృద్ధుడినీ మానవత్వం లేకుండా కుక్కను లాగేసినట్లుగా లాగేసి రోడ్డుపక్కన పడవేసి వేళ్లి దళిత వృద్ధుడు మరణించటానికి గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కారణం అవ్వటం పైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తచేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళితులను కించపరచినట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాక్యాలను వక్రీకంచటం మీకు సిగ్గుగా అనిపించటం లేదా సాకే శైలజానాథ్ .గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో దాడులు జరిగిననాడు,దళితులకు తీరని అన్యాయం జరిగినాడు మీరు ఎందుకు స్పందించలేదు. దళిత ద్రోహి అయినా జగన్మోహన్ రెడ్డి పార్టిలో చేరిన మీరు నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని వ్విమర్శించటం హాస్యాస్పదం గా ఉంది మాజీ మంత్రి శైలజానాథ్ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.





## ఫిర్యాదుల పరిష్కార వేదిక...

**పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యం - కలెక్టర్ పి. అరుణ్ బాబు**



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూలై 7**

పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 198 అర్జీలు వచ్చాయని కలెక్టర్ పి అరుణ్ బాబు తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా అధికారులంతా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన పిజిఆర్ఎస్ సమావేశంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 198 అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా నాణ్యతతో పరిష్కరించాలి అని అన్నారు, ప్రతి ఫిర్యాదుదారుని సంతృప్తి పొందేలా సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నదే మా ధ్యేయం అని తెలిపారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. అలాగే, ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని సమగ్ర పరిష్కారం అందించాలని అధికారులను కోరారు. శాఖాపరంగా వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు తమ సిబ్బందితో సమీక్షించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తమ పరిధిలోకి రానిది అనిపించినప్పుడు సంబంధిత శాఖకు ఫిర్యాదు పంపాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా వాకా ఆనంద శేషబాబు





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 7**

జాతీయ తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే ఆనందబాబు సమక్షంలో సోమవారం నియమించడం జరిగింది. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో జరిగిన విస్తృతస్థాయి పార్టీ కార్యకర్తల సమావేశంలో నూతనంగా ఆనందబాబు నూతన కమిటీని ప్రకటించారు. మండల పార్టీ అధ్యక్షులు వాకా ఆనంద శేష బాబు, ఉపాధ్యక్షులు గా నూతక్కి దినకర్ బాబు, ప్రధాన కార్యదర్శి జి. లెనిన్ కార్యనిర్వాహక కార్యదర్శులుగా వరికూటి రామ మనోహర హరిప్రసాద్, వేములపల్లి సుధారాణి, పప్పుల గంగాధర్, కార్యదర్శులుగా యలవర్తి జార్జ్, యర్రంశెట్టి పార్ధ సారధి, షేక్ సయ్యద్ మహమ్మద్ ఖాద్రి, కోశాధికారిగా తడవర్తి సోమశేఖర్, క్లస్టర్ కమిటీ కన్వీనర్లుగా 9 వ క్లస్టర్ కన్వీనర్ మోటూరి పుణ్య శ్రీనివాసరావు(చినబాబు), 10 వ క్లస్టర్ కన్వీనర్ గా వామనపల్లి వెంకట కోటేశ్వరరావు, భట్టిప్రోలు మండల అనుబంధ విభాగ అధ్యక్షులుగా తెలుగు యువత పోతార్లంక రాజేష్, ఎస్సీ సెల్ నన్నెపాముల జైపాల్, బీసీ సెల్ జొన్నాదుల వెంకటేశ్వరావు, ఐ టి డి పి సెల్ గోవర్ధనగిరి నవీన్ ఎంపికైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా వేమూరు శాసన సభ్యులు,మాజీ మంత్రి ఆనంద బాబు నూతనంగా నియమితులైన వారందరికీ అభినందనలు తెలిపారు.భట్టిప్రోలు మండల తెలుగు దేశం పార్టీ బలోపేతంకు అందరూ కృషి చేయాలి అని దిశా నిర్దేశం చేసారు.

## ఇందిరమ్మ నువ్వు కనపడవా



**పెన్ పవర్ కారంపూడి జులై 7**

జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ప్రధానమంత్రి దివంగత నేత స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహానికి కూడా చూసే భాగ్యాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమణకు గురి చేశారు. మండలంలోని గాదెవారిపల్లె గ్రామంలో రోడ్డు పక్కనే ఉన్న ఇందిరమ్మ విగ్రహానికి కొందరు వ్యక్తులు తమ అవసరాలకు తమ అవసరాల కోసం కమ్మేశారు. ఆమె ప్రజలకు కూడా కనపడకుండా అక్రమార్కులు చేశారు. దీంతో ఆమె కూడా రోడ్డు పక్కల ప్రజలు చూసే భాగ్యానికి కనుమరుగైంది. అధికారులు మాత్రం విగ్రహాన్ని వాళ్ళ నిదర్శనానికి నిదర్శనం. ఇప్పటికైనా జాతీయ నాయకులను గుర్తించుకోవాల్సిన అవశ్యకత అధికారులపై ఉందని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

# కూటమి ప్రభుత్వానికి అభిప్రాయబేధాల కంటే అభివృద్ధే ముఖ్యం : ప్రత్తిపాటి

**15వ ఆర్థిక సంఘం నిధులతో అత్యవసర పనులు చేపట్టండి -బీ.పీ.ఎస్ - ఎల్. ఆర్.ఎస్ నిధులతో ప్రజల మౌలిక అవసరాలు తీర్చండి.**

**పట్టణంలోని బావుల్ని శుభ్రపరిచి.. ప్రజలు వినియోగించుకునేలా చేయండి.**

**తక్షణమే రోడ్లు.. కాలువలపై ఉన్న ఆక్రమణల్ని తొలగించాలి.**

**పట్టణ ప్రగతి.. ప్రజాసమస్యల పరిష్కారంపై మున్సిపల్ అధికారులు..కౌన్సిలర్లతో ప్రత్తిపాటి సమీక్ష.**







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 07:**

పురపాలక అధికారులు... సిబ్బంది.. కౌన్సిలర్లు పట్టణాభివృద్ధి, ప్రజాసమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, చెత్తసేకరణ వీధిలైట్లు రోడ్లు.. డ్రైనేజ్ ల నిర్మాణం.. కాలువల శుభ్రత.. తాగునీటి సరఫరాపై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూడాలని మాజీమంత్రి. శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశించారు.

**స్వార్థపరుల బేధాభిప్రాయాల కంటే అభివృద్దే ముఖ్యం**

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఆయన వార్డు కౌన్సిలర్లు, అధికారులతో పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధిపనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తమ వార్డుల్లోని సమస్యలపై కౌన్సిలర్లు ప్రత్యేక దృష్టిపెట్టాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో చురుగ్గా వ్యవహరించాలని ప్రత్తిపాటి సూచించారు. ఇతర పార్టీల కౌన్సిలర్లు చెప్పినా..చెప్పకపోయినా స్థానికులతో మాట్లాడి ఆయా వార్డుల్లోని సమస్యల్ని కూడా అధికారులే పరిష్కరించాలన్నారు. కూటమిప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుంది, ప్రజాభిప్రాయాలను గౌరవిస్తుంది తప్ప... స్వార్థపరుల బేధాభిప్రాయాలను కాదని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.



**రూ.5.40 కోట్లతో రోడ్లు..డ్రైనేజ్ ల నిర్మాణం.. తాగునీటి సరఫరా సమస్యల్ని పరిష్కరించండి**

ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థికసంఘం రెండో విడత నిధులు రూ.1.90కోట్లతో కౌన్సిలర్లు తమవార్డుల్లో ప్రజలకు అత్యవసరమైన పనుల్ని పూర్తిచేయాలన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మంజూరైన బీ.పీ.ఎస్ - ఎల్. ఆర్.ఎస్ గ్రాంట్ రూ.3.50కోట్లతో సీసీ రోడ్లు..డ్రైన్ల నిర్మాణంతో పాటు తాగునీటి సరఫరా, ఇతర అభివృద్ధిపనులు చేపట్టాలని, అందుకు అవసరమైన ప్రణాళికను అధికారులు సిద్ధం చేయాలని ప్రత్తిపాటి ఆదేశించారు.

**ఆక్రమణలు తొలగింపుపై వెంటనే దృష్టిపెట్టండి..**

పట్టణంలోని ఆక్రమణలపై వెంటనే దృష్టిపెట్టాలని.. రోడ్ల విస్తరణకు ఉన్న అడ్డంకుల్ని తొలగించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. నరసరావుపేట రోడ్డు నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వరకు, చెక్ పోస్ట్ నుంచి కళామందిర్ కూడలివరకు .. బెంగుళూరు బేకరీ నుంచి నరసరావుపేట అమృత్ దాబా వరకు ఉన్న ఆక్రమణల్ని వెంటనే తొలగించి, రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు. తాగునీటి బోర్లు వేయాలన్న ప్రజల విజ్ఞప్తుల్ని పరిశీలించాలని, దాతలు... ఆసిస్ట్ వంటి స్వచ్ఛంద సంస్థల్ని సంప్రదించి బోర్లు వేయించాలన్నారు. పట్టణంలో నిరుపయోగంగా ఉన్న బావుల్ని వెంటనే శుభ్రపరచాలని, నీటిని శుభ్రంగా తోడేసి మరలా వాటిలో చెత్తవేయకుండా ఇనుప కంచెలతో మూసివేయాలని ప్రత్తిపాటి సూచించారు. సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ కౌన్సిలర్ లు, మున్సిపల్ సిబ్బంది, నాయకులు తదితరులున్నారు.

# భట్టిప్రోలు గ్రామం లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం -పాల్గొన్నశాసన సభ్యులు ఆనందబాబు






**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 7**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమము లో వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు సోమవారం పాల్గొన్నారు. భట్టిప్రోలు(రైలుపేట) గ్రామము లోని ఇంటి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి పాంప్లెట్ రూపంలో అందజేసి,వారు ఎదుర్కొంటున్న సమస్యలను నోట్ చేసుకొని ఆ సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. డోర్ టు డోర్ కార్యక్రమాన్ని మై టిడిపి ఆప్ ద్వారా అప్డేట్ చేశారు. అనంతరం భట్టిప్రోలు మండల తెలుగుదే పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు నాయకులు మీద ఉంది.ప్రతిరోజు 25 నుంచి 30 గృహాలను సందర్శించి ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను అలాగేమీ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వారికి తెలియజేసి,ఇంకా వారి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నోట్ చేసుకొని నా దృష్టికి తీసుకురావాలన్నారు. డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసినప్పుడు వెంటనే అక్కడే మై టిడిపి ఆప్ లో ప్రోగ్రాంను అప్డేట్ చేయాలి.అలాగే ఇంకా మిగిలిపోయి ఉన్నటువంటి అనుబంధ సంఘాల కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలి.బూత్ యూనిట్ క్లస్టర్ ఇంచార్జిలు కుటుంబ సాధికార సారథులను వెంటనే నియమించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంక టసుబ్బయ్య, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వంగా సాంబిరెడ్డి,వేమూరు మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్ల సాయిబాబా, మండల పార్టీ అధ్యక్షులు వాకా ఆనంద శేషబాబు, నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు,ఎర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, జడ్పీ తిరువీధుల ఉదయభాస్కరి,యడ్ల జయాశీలరావు,డొక్కు శ్రీనివాసరావులు, భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీ ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు,ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**పెన్ పవర్, గుంటూరు, జూలై. 7**

రాష్ట్రంలోని టీడీపీ ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు సాధ్యమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గము 23వ డివిజన్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం డివిజన్ లో పర్యటించి, ప్రజా సమస్యలు తెలుసుకొని, సంక్షేమ పథకాల అమలు గురించి వాకబు చేయగా ప్రజలు జగన్ ప్రభుత్వంలో కన్నా, ఎన్డీయే కూటమి పాలనలో రెట్టింపు సంక్షేమాన్ని పొందుతున్నామని హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా ఆటో డ్రైవర్ లను పలకరించగా గత ప్రభుత్వంలో గుంటల మయంగా మారిన గుంటూరు నేడు రోడ్లు వేయటం వలన ప్రయాణం సాఫీగా సాగుతుందని, ప్రమాదాలు కూడా తగ్గాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు గ్రామాల్లో పర్యటించి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం,



పెన్షన్ల పెంపుదల పై ప్రజల నుండి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తొన్నామని, అన్నదాత సుఖీభవ అమలు చేసి రైతులను ఆదుకుంటామన్నారు. అదేవిధంగా వడ్డెర సోదరుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, వారిని ఆర్థికంగా పైకి తీసుకొని రావటమే ధ్యేయంగా పనిచేస్తున్నదని, రాష్ట్ర ప్రభుత్వం వడ్డెరలను గుర్తించి వడ్డెర్ల ఆరాధ్య దైవమైన వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని జీవో విడుదల చేసిందని, బీసీల సంక్షేమానికి పెద్ద పీట వేసే ప్రభుత్వం తమదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో లామ్ వర్ధన్ రావు, గంటా మౌలిక, సాధు రాజేష్, మల్లె ఈశ్వర రావు, యాకోబు, నవమి, గోపి, గంధం చలపతి రావు, తోట సాంబశివరావు, సయ్యద్ ఇంతియాజ్, బాబు రావు, మస్తాన్ వలి, అబ్దుల్లా ఖాన్, పులి పృధ్వి, బుడే భాయ్, బంగారు బాబు, రత్న కుమారి, దిలావార్ షేక్, గంటా సాయి, మొవ్వ వేణు, కందునూరి కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## 42 మంది ఎన్సిసి విద్యార్థులు ఎంపిక



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 7**

భట్టిప్రోలు మండలం ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 22 ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి తెనాలికి చెందిన సుబేదార్ సునీల్, అనంత్,నాగరాజుల ఆధ్వర్యంలో సోమవారం జూనియర్ డివిజన్ మరియు జూనియర్ వింగ్ కొరకు 42 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహనరావు,అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్ కనపర్తి దాదిమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా మొహర్రం

**పెన్ పవర్ కారంపూడి జులై 7**

కుల మతాలకు అతీతంగా మొహరం పండుగను మండలంలో ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కారంపూడి గాదె వారిపల్లి, పెద్దకొదమగుండ్ల, చింతపల్లి, పెట్టశాన్నిగండ్ల, కారంపూడి గ్రామాలలో జరుపుకున్నారు. వివిధ వేషధారణలతో పలువురుని ఆకట్టుకున్నారు. పిర్లను గత రాత్రి నుండి గ్రామంలో ఊరేగింపు నిర్వహించి పిర్ల చావిడికి తరలించారు. మొహరం సందర్భంగా పిర్లను గ్రామాలలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు, గ్రామస్తులు, అధికంగా పాల్గొన్నారు.







# పార్టీ పరంగా కార్యకర్తలు.. ప్రభుత్వంలో ప్రజలే చంద్రబాబు తొలి ప్రాధాన్యత : ప్రత్తిపాటి

**అనైక్యత, అభిప్రాయబేధాలతోప్రభుత్వానికి.. పార్టీకి చెడ్డపేరు వస్తోంది. ఇప్పటికైనా తీరు మార్చుకోండి.**

**నియోజకవర్గ గెలుపులో పట్టణ క్యాడర్ పనితీరే కీలక పాత్ర పోషిస్తోంది -శాశ్వత అధికారమే మనందరి ఏకైక లక్ష్యమని గ్రహించండి**

**చేసిన పనిని చెప్పుకుంటే చాలు.. మరేపార్టీకి రాష్ట్రంలో పుట్టగతులుండవు -వైసీపీ దుష్ప్రచార కట్టడిలో పార్టీ శ్రేణులు మెరుపువేగంతో స్పందించాలి.**

**బూత్..క్లస్టర్.. యూనిట్ ఇన్ ఛార్జ్ లు.. పార్టీ శ్రేణులకు ప్రత్తిపాటి దిశానిర్దేశం.**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 07:**
కూటమిప్రభుత్వ ఏడాది పాలన... ప్రభుత్వ పనితీరు.. ప్రజలకు అందించిన సంక్షేమం.. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత టీడీపీ శ్రేణులదేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. పదవులు పొందిన వారు ప్రజల్లోకి వెళ్లకపోతే కోరి సమస్యలు కొని తెచ్చుకున్నట్టేనని ప్రత్తిపాటి తెలిపారు. శాశ్వత అధికారమే లక్ష్యంగా, గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలన్నారు. సోమవారం ఆయన స్థానిక క్యాంప్ ఆఫీసులో, పార్టీ కార్యాలయంలో బూత్..క్లస్టర్..యూనిట్ ఇన్ ఛార్జ్ లు, నాదెండ్ల, యడ్లపాడు మండల నాయకులతో సమావేశమయ్యారు. 'సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశం' ప్రధాన ఉద్దేశాన్ని.. ప్రభుత్వ ఆలోచనల్ని... పార్టీ భవిష్యత్ లక్ష్యాలను ప్రత్తిపాటి వారికి వివరించారు. ప్రధానంగా పట్టణపరిధిలోని ఇన్ ఛార్జ్ లు.. కే.ఎస్.ఎస్ (కుటుంబసాధికార సారథి) లు ప్రభుత్వ పనితీరును విస్తృతంగా ప్రచారం చేయాలని, మైటీడీపీ యాప్ లో ఎప్పటికప్పుడు తమ పరిధిలోని 50 ఇళ్ల వివరాలు నమోదు చేయాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వ పథకాలు..రాయితీలను పార్టీ శ్రేణులు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్.ఎస్.ఎమ్.ఈ పార్కులు, కేంద్ర రాష్ట్రప్రభుత్వ సబ్సిడీ రుణాలతో శ్రేణులు మెరుగైన భవిష్యత్ కు బాటలు వేసుకోవచ్చని ప్రత్తిపాటి చెప్పారు.

వైసీపీ చేయలేని అభివృద్ధి..సంక్షేమాన్ని కూటమిప్రభుత్వం ఏడాదిలోనే చేసింది. పదవులు పొందిన వారు ప్రజల్లో తిరగాల్సిందేనని, తమకు బాధ్యతలేదన్నట్టు వ్యవహరిస్తే వారే నష్టపోతారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఏడాదిపాలనపై ప్రజల సంతృప్తి ఎలా ఉందో తెలుసుకోవాల్సిన బాధ్యత బూత్..క్లస్టర్..యూనిట్ ఇన్ ఛార్జ్ లు..కే.ఎస్.ఎస్ లదేనన్న ప్రత్తిపాటి. ప్రతి ఇంటికీ వెళ్లి.. గత ప్రభుత్వ పాలనకు.. కూటమి ఏడాదిపాలన మధ్య వ్యత్యాసాన్ని అర్థమయ్యేలా వివరించాలన్నారు. గత పాలకులు బటన్ నొక్కుడుపేరుతో చేసిన మోసాల్ని.. పాలన ముసుగులోసాగించిన దోపిడీని ప్రజలకు వివరించాలన్నారు. ఐదేళ్లలో వైసీపీ చేయలేని అభివృద్ధి.. సంక్షేమం కూటమిప్రభుత్వం కేవలం సంత్సరంలోనే చేసినదాన్ని ప్రజలకు ఓపిగ్గా వారికి వివరించాలన్నారు. గ్రామాల్లోని ఎన్నారైలను సంప్రదించి వారిని పీ-4లో భాగస్వాముల్ని చేయాలన్నారు. గ్రామనాయకత్వం పీ-4పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బూత్ కన్వీనర్లు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తే టీడీపీ గెలుపు నల్లేరుపై నడకే అవుతుందని ప్రత్తిపాటి తెలిపారు. ప్రతి కన్వీనర్ తన పరిధిలోని 400-500 ఇళ్లలోని వారికి ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. మన నాయకత్వం రాష్ట్రానికి... ప్రజలకు చేసిన మంచి గురించి చెప్పుకుంటే చాలని, రాష్ట్రంలో మరేపార్టీకి పుట్టగతులు కూడా ఉండవని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ప్రతి ఒక్కరూ రోజులో ఒక గంటైనా పార్టీకి.. ప్రజలకు కేటాయిస్తే ఊహించని ఫలితాలు వస్తాయన్నారు.

**పార్టీపరంగా కార్యకర్తలు.. పాలనాపరంగా ప్రజలే నాయకుడి తొలిప్రాదాన్యత..**

పార్టీ పరంగా కార్యకర్తలు.. పాలనాపరంగా ప్రజలే చంద్రబాబుకు ముఖ్యమని, ప్రభుత్వంలో ఉన్నందున మన నాయకుడు ప్రజల అవసరాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనే సత్యాన్ని పార్టీ కేడర్ గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. మా నాయకుడే రాష్ట్రాన్ని నిలబెట్టాడని ప్రతి కార్యకర్తల కాలర్ ఎగరేసి గర్వంగా చెప్పుకునే రోజులు వస్తాయన్నారు. కార్యకర్తల కష్టాన్ని మన నాయకులు చంద్రబాబు, లోకేశ్ అర్థం చేసుకున్నారని, ఎప్పుడు ఎలా తమసైనికుల రుణం తీర్చుకోవాలో వారికి బాగా తెలుసునని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజలకు మంచిచేస్తున్న ప్రభుత్వంపై వైసీపీ కావాలనే దుష్ప్రచారం చేస్తోందని.. జగన్, వైసీపీ నేతలు.. ఆ పార్టీ సోషల్ మీడియా బృందం కల్పిత విషప్రచార కట్టడిలో పార్టీ శ్రేణులు చురుగ్గా వ్యవహరించాలని ప్రత్తిపాటి సూచించారు. రాష్ట్రప్రగతే లక్ష్యంగా పనిచేస్తున్న చంద్రబాబు సంకల్పం.. పట్టుదలలో మనమూ భాగస్వాములవుదామని ప్రత్తిపాటి శ్రేణులకు పిలుపునిచ్చారు.

## తనకు న్యాయం చేయండి

**జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ కు-సురేష్ వినతి**



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 7**
భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామానికి చెందిన దళిత రైతు జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ గడ్డం సునీల్ కుమార్ బాబు ను కలిసి,పోలీస్ మరియు రెవెన్యూ అధికారులపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భట్టిప్రోలు లో యన్నం సురేష్ విలేకరులతో మాట్లాడుతూ పెసర్లంక గ్రామంలో నాకు ఉన్నటువంటి పొలంలో అగ్రవర్ణానికి చెందిన పలువురు రైతులు నాపై దాడి చేసి నా పొలాన్ని అక్రమముగా ఆక్రమించి పొలం మధ్యలో కూడా రోడ్డు వేశారన్నారు. దీనిపై గతంలో రెవెన్యూ మరియు పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ను ఆశ్రయించగా ఎస్సీ కమిషన్ తక్షణమే స్పందించి అప్పటి ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పొలాన్ని పరిశీలించి పొలంలో అక్రమంగా పొలాన్ని ఆక్రమించి రోడ్డు వేయటాన్ని గుర్తించి అధికారుల తీరును తప్పుపట్టారు. తక్షణమే రోడ్డు తొలగించి రోడ్డు వేసిన నిందితులపై కేసు నమోదు చేయండి అని అధికారులను ఆదేశించారన్నారు. అనంతరం రెవిన్యూ అధికారులు రోడ్డు ను తొలగించారన్నారు. పోలీసు వారు నిందితులపై కేసు నమోదు చేశారు రెవెన్యూ మరియు పోలీసు అధికారులు అండదండలతో మా పొలంలోమరల రోడ్డు వేశారు అడ్డగించిన నాపై నా కుటుంబ సభ్యులపై దాడి చేశారని దీనిపై అనేకమార్లు పోలీస్ మరియు రెవెన్యూ అధికారులు కు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోగా అధికారులే నన్ను నా కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారని,నా పొలంలో అక్రమంగా వేసిన రోడ్డు తొలగింపు చేయమని మరియు నిందితులతో పాటు అధికారులు వలన నాకు ప్రాణహాని ఉన్నదని నాకు ప్రాణ రక్షణ కల్పించండి అని జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ గడ్డం సునీల్ కుమార్ బాబు ను కలిసి ఫిర్యాదుచేయగా వెంటనే స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు బాపట్ల జిల్లా ఎస్పీ ల కు పొలంపై ఉన్న వివాదమును పరిశీలించి 15 రోజుల లోపు రిపోర్టు ను జాతీయ ఎస్సీ కమిషన్ కార్యాలయానికి పంపవలసిందిగా ఆదేశాలు జారీ చేశారని సురేష్ తెలిపారు.

## డా. ఎన్.టి.ఆర్. ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల కాలేజ్ మరియు హాస్టల్ డే వేడుకలు ఘనంగా








**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 7**
ఆచార్య ఎన్జీ రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న డా. ఎన్.టి.ఆర్. ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల, బాపట్ల వారి వార్షిక కళాశాల మరియు హాస్టల్ డే - 2025 వేడుకలు కళాత్మకత, సాంస్కృతిక విలువల సమ్మిళితంగా, ఆదర్శంగా, అత్యంత ఉత్సాహభరితంగా సోమవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ప్రారంభమే ఒక కళాత్మక పండుగలా సాగింది. విద్యార్థులచే సమర్పించబడిన వెల్‌కమ్ డ్యాన్స్ వినూత్నతకు, శ్రద్ధకు, శ్రావ్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఆపై భారతదేశ వివిధ రాష్ట్రాల సంస్కృతిని ప్రతిబింబిస్తూ మలిచిన రాజ్యాల ప్రాతినిధ్యం నృత్యాలు, పలు ప్రాంతీయ వేషధారణలతో, సంగీత నృత్యాల సమ్మేళనంగా, భారతీయ ఐక్యతకు మార్గదర్శిగా నిలిచాయి. తర్వాత విశ్వవిద్యాలయ గీతాన్ని ఆలపించడంతో పాటు, దీపప్రజ్వలన కార్యక్రమం జరగడం ద్వారా వేడుకలకు శాస్త్రీయ ఘనత చేకూరింది. కార్యక్రమాన్ని ముఖ్యంగా కళాశాల అసోసియేట్ డీన్ డా. ఎం. సర్దార్ బేగ్ తమ కాలేజీ నివేదిక ద్వారా ప్రారంభించారు. ఇందులో విద్యార్థుల బహుముఖ ప్రతిభను గుర్తించి, ఫుడ్ సైన్స్ రంగంలో విద్యార్థులు చేపడుతున్న కొత్తదన ప్రయత్నాలను, పరిశోధనాభిముఖతను విశేషంగా ప్రశంసించారు. హాస్టల్ వార్డెన్ వై. అరుణ కుమారి గారు హాస్టల్ నివేదికను సమర్పిస్తూ, హాస్టల్ వాతావరణాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళతామన్నారు. డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డా. ఎ. మణి గారి అధ్యక్ష ప్రసంగం విద్యార్థుల్లో విజ్ఞానబద్ధమైన ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా ఉండింది. వారి మాటలు విద్యార్థులలో నవ ఉత్తేజాన్ని నింపాయి. గౌరవ అతిథిగా విచ్చేసిన డా. ఏ.వి. రమణా గారు ఫుడ్ టెక్నాలజీ రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లను విశ్లేషిస్తూ, విద్యార్థులను సిద్ధంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రధాన అతిథిగా విచ్చేసిన ఆంగ్రు ఉపకులపతి డా. శారద జయలక్ష్మి దేవి గారు మాట్లాడుతూ : "విద్యార్థులు తమలోని విజ్ఞానాన్ని మానవ కళ్యాణానికి ఉపయోగించాలి. ఫుడ్ సైన్స్ అనేది కేవలం ఒక శాస్త్రమే కాకుండా, సమాజాన్ని ఆరోగ్యంగా మార్చే శక్తి" అని పేర్కొన్నారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన శ్రీ పొట్లూరి భాస్కర రావు గారు విద్యార్థుల్లో పరిశ్రమలు కోరుకునే నైపుణ్యాలపై దృష్టిపెట్టి, ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం జరిగిన స్పోర్ట్స్ - సాంస్కృతిక విభాగాల బహుమతి పంపిణీ కార్యక్రమం విద్యార్థుల విజయాలను ఘనంగా గుర్తించిన ఘట్టంగా నిలిచింది. విద్యార్థుల ప్రదర్శించిన ఆధునిక నృత్యాలు, థీమ్ స్కిట్‌లు, మైమ్ ప్రదర్శనలు కళాశాల స్థాయిని ప్రతిబింబించేలా, ఆహ్లాదకరంగా, ఆలోచింపజేసేలా సాగాయి. ఈ సందర్భంగా కాలేజీ వార్షిక "%ఓళిళిఖి ఊలిబీనీదీళిజిళివీరిరీశి%" మ్యాగజైన్‌ను విడుదల చేయగా, హాస్టల్ కార్మికులకు కొత్త దుస్తుల పంపిణీ జరగడం మానవతా విలువలకు అద్దం వేసింది. జాతీయ గీతంతో అధికారిక కార్యక్రమం ముగిసింది. అనంతరం విందు నిర్వహించబడింది. చివరిగా డా. ఎస్. బ్లెస్సీ సాగర్ గారు సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ వేడుకల విజయవంతతకు తోడ్పడిన ప్రతి విద్యార్థి, అధ్యాపకుల కృషిని కొనియాడారు.

## ఆర్టీఐ రాష్ట్ర సలహాదారునిగా బత్తుల మురళి నియామకం - మట్ట ప్రసాద్ ప్రకటన



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూలై 7**
సమాచార హక్కు చట్టం ( ఆర్ టి ఐ యాక్ట్ ) మానవ హక్కులు, లోకాయుక్త వ్యవస్థపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న ఫోరమ్ ఫర్ ఆర్టీఐ సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సలహాదారునిగా సామాజికవేత్త బత్తుల మురళి ని నియమించినట్లు జాతీయ ఉపాధ్యక్షులు మట్ట ప్రసాద్ సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. అమరావతిలోని కేంద్ర కార్యాలయంలో ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ ను బత్తుల మురళి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మట్ట ప్రసాద్ మాట్లాడుతూ బత్తుల మురళి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న సామాజిక సేవా, నిత్యం అన్నదాన సేవలు, ప్రజలలో హక్కులపై అవగాహన కల్పించే ప్రయత్నాల గురించి ప్రత్తిపాటికి వివరించారు. గతంలో నరసరావుపేటలో నిర్వహించిన నేషనల్ సమ్మిట్ లో మురళి సహకారం ప్రశంసనీయమని కొందరు ప్రముఖులు పేర్కొన్నారు. సామాజిక సేవపై మురళి లోతైన ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని, ఆయనను రాష్ట్ర సలహాదారునిగా నియమించినట్లు ప్రత్తిపాటి చంద్రమోహన్ నిర్ణయం తీసుకున్నారని మట్ట ప్రసాద్ తెలిపారు. బాధ్యత స్వీకరించిన అనంతరం, సంస్థ సిద్ధాంతాలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు తన పూర్తి సహకారం అందించనున్నట్లు బత్తుల మురళి హామీ ఇచ్చిరని వెల్లడించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా మురళి నియామకాన్ని ప్రజలు హర్షాతిరేకాలతో స్వాగతిస్తున్నారని తెలియచేశారు. సామాజిక న్యాయం, పారదర్శక పరిపాలనకు బత్తుల మురళి వంటి నాయకులు అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు.

## కాకర్ల నందు ఎంఆర్ పిఎస్ జెండా ఆవిష్కరణ



**అర్ధవీడు, పెన్ పవర్, జులై 7**
ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్ పిఎస్ ఉద్యమం నేటి తో 31 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం కాకర్ల నందు గ్రామం నందు సోమవారం ఎంఆర్ పిఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పద్మశ్రీ మంద కృష్ణా మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్ర్యమంలో గిద్దలూరు నియోజక వర్గ ఎంఆర్ పిఎస్ ఇన్చార్జ్ చల్లగాలి. విజయ్ కుమార్ మాదిగ , ఎంఆర్ పిఎస్ సీనియర్ నాయకులు అర్ధవీడు మండల అధ్యక్షులు ధనరాజ్ మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా బాద్యులు పానుగంటి విల్సన్ మాదిగ, తదితర నాయకులు , మాదిగ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు అందజేసిన ఎల్ఐసీ ఏజెంట్లు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్ పెన్ పవర్ జూలై 7**
ఈనెల 9వ తేదీన చేపట్టిన అఖిలభారత సమ్మెలో భాగంగా ఎల్ఐసీ ఏజెంట్లు కూడా సమ్మె చేస్తున్నట్లు సమ్మె నోటీసులు కనిగిరి శాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ జివి సాయికుమార్ కు సోమవారం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసీ లో ప్రవేశపెట్టిన సంస్కరణలకు వ్యతిరేకంగా, మరియు కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోల్డ్ గా మార్చిన దానికి వ్యతిరేకంగా, ఈ సమ్మెలో పాల్గొంటున్నట్లు ఎల్ఐసి ఏఓఐ యూనియన్ (సిఐటియు) జోనల్ కమిటీ సభ్యులు సీఎం కొండయ్య అన్నారు. కార్యక్రమంలో పి మహేష్ , కే అనూక్ , కైపు వెంకటేశ్వర రెడ్డి , వై బ్రహ్మయ్య, బషీర్, రాజశేఖర్ రెడ్డి, ఎస్ తిరుపతిరెడ్డి, యువి రమణ , మండే వెంకట కొండారెడ్డి, సైకం మాల్యాద్రి రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు బోధన సామాగ్రి పంపిణీ



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 7**
మండలంలోని రెడ్డిగారికొత్తపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి హరిబాబు ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు చల్లా మాల్యాద్రి కుమారులు మనోజ్, మధు సొంత నిధులతో నోడ్సులు, జామెంట్రి బాక్స్ ,పెన్స్, ఇతర సామగ్రి ఉచితంగా సోమవారం పంపిణి చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి హరిబాబు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బోధన సామాగ్రి పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులను అభినందించారు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయం చేస్తామని తెలిపారు ఈ కార్య క్రమంలో చావా సుబ్బయ్య, ఉపాధ్యాయురాలు ఆర్ వి సౌజన్య,విద్యాకమిటి చైర్మన్ రాజేశ్వరి,దాతలు మనోజ్,మధు, తల్లి తండ్రులు ,సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కంచర్ల రామయ్యకు నివాళులు

**సియస్ పురం, పెన్ పవర్ జులై 7**
కందుకూరు పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజి అధినేత దివంగత కంచర్ల రామయ్యకు ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ భాష వారి సోదరులు షేక్ ఖలీలు సోమవారం కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం వారి తనయుడైన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ని కలిసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



# ఉపాధ్యాయిని కళ్యాణికి ఘన సన్మానం



పెన్ పవర్ ,కంభం జులై 7

కంభం మండలంలోని ఎన్ఆర్ తురిమెళ్ళ ప్రాథమిక పాఠశాల నుండి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయిని  పి.వి.ఎన్ కళ్యాణి కి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు  భాస్కర్ నాయుడు  ఉపాధ్యాయురాలు  జ్యోతి లక్ష్మమ్మ  సిఆర్పి.అనురాధ సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయిని కళ్యాణి  విద్యా సేవలను గుర్తుచేస్తూ,పాఠశాల అభివృద్ధికి ఆమె చేసిన కృషి ప్రశంసనీయమని అభినందించారు.నిబద్ధత కలిగిన గురువులకు ఎక్కడైనా మంచి గుర్తింపు ఉంటుందని బదిలీల ప్రక్రియలో భాగంగా ఉపాధ్యాయులు మరో పాఠశాలకు వెళ్ళినా వారి స్మృతులు పాఠశాలకు స్ఫూర్తిగా ఉంటాయని తెలిపారు.

# సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం



కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 7

సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ ప్రదాన ధ్యేయమని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం కనిగిరి మునిసిపాలిటి 7వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు పరిష్కరించి కనిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నమన్నారు. సంవత్సర కాలంలో  ప్రజలకు అందించిన అభివృద్ధి సంక్షేమంను  కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి తెలియజేసి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని యాప్ లో నమోదు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నారాయణస్వామికి ఆదివారం ఆదాయం రూ. లక్ష, 48, వేల 681 రూపాయలు





సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 7

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామికి ఆదివారం ఆదాయం రూ 1,48,681 లు వచ్చినట్లు  శ్రీ నారాయణస్వామి వారి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, నారాయణస్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. దర్శన టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ.66,230 లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ.29,870 లు , శాశ్వత అన్నదానమునకు ఆదాయం రూ.52,581 లు వచ్చినట్లు తెలిపారు శాశ్వత అన్నదాన పథకం నకు బేస్తవారిపేట గ్రామమునకు చెందిన ఆకుల వెంకటనారాయణ ధర్మపత్ని తిరుపతమ్మ రూ.30,116 లు మరియు సిఎస్పురం మండలం పెద్ద గోగులపల్లి గ్రామమునకు చెందిన మిరియం నారాయణ, బాల గురువమ్మ కుమారుడు నారాయణస్వామి రాధిక రూ .10,116 లు అందజేసినట్లు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ






పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 7

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాదిగ జాతి అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ జాతికే మణిరత్నమని పుల్లల చెరువు సర్పంచ్ బడిపాటి ఓబులు అన్నారు.సోమవారం పుల్లల చెరువు మండల కేంద్రంలో, ఆర్ ఉమ్మడివరంగ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం తో పాటు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఎంఆర్పిఎస్ నాయకులు ఘనంగా నిర్వహించి, అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా  పుల్లల చెరువు ఎంపీపీ కందుల వెంకటయ్య, పుల్లల చెరువు సర్పంచ్ బడిపాటి ఓబులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకు మందకృష్ణ మాదిగ చేస్తున్న కృషి అనర్వచనీయమని వర్గీకరణ సాధించేంతవరకు విశ్రమించేది లేదన్నారు.ఎంఆర్పిఎస్ ఆవిర్భావం ఓ చరిత్ర అని స్థాపించిన మందకృష్ణ మాదిగ జాతికే వన్నె తెచ్చారని ఆయన తన జాతి అభివృద్ధితోపాటు దివ్యాంగులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. అనంతరం ఎంఆర్పిఎస్ జిందాబాద్, మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో పుల్లల చెరువు ఎంపీపీ కందుల వెంకటయ్య, పుల్లల చెరువు సర్పంచ్ బడిపాటి ఓబులు, సింగా ప్రసాద్, బడిపాటి ఆంజనేయులు, పుల్లల చెరువు ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు వెంకటేష్, కుక్కముడి ముసలయ్య, గణేశ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాటలతోనే సరి.. మంచినీటి సదుపాయం ఎక్కడ మరి



కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 07

ఒంగోలు మామిడి పాలెం ఎస్ ఎస్ ట్యాంక్ -1 మీద వాకర్స్ కోసం మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయాలని కోరుతూ ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ నూకతోటి రవికుమార్, అట్లూరి రాఘవులు, ఆడే రామ సుబ్బారావు లు జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు.  మంచినీటి సదుపాయం కోసం 2025 జూన్ 23, జూన్ 30  రెండు సార్లు జిల్లా కలెక్టర్ కి అర్జీ సమర్పించామని వాకర్స్ క్లబ్ వారు తెలిపారు. అర్జీలు ఇచ్చిన రెండు సార్లు కూడా ఒకసారి ఆర్వో ప్లాంట్ కోసం అర్జీ ఇమ్మని, రెండోసారి అంచనాలు తయారు చేసి టెండర్ ప్రక్రియ ద్వారా పనిని త్వరిత గతిన పూర్తి చేస్తామని మునిసిపల్ అధికారులు జవాబు ఇచ్చారని తెలిపారు. ఇప్పుడైనా స్పందించి వాకర్స్ కోసం మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదే సందర్భంగా ఎస్ఎస్ ట్యాంక్ గట్టుమీద నాలుగు చోట్ల షెడ్స్, బెంచీలు, టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఇన్చార్జి కలెక్టర్ గోపాలకృష్ణ ఈ మేరకు స్పందించి సమస్య పరిష్కారానికి త్వరలో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని తెలిపారు.

# ఎరువులు పురుగుమందుల షాపుల తనిఖీ

## ఏవో షేక్. మహమ్మద్.





పెన్ పవర్ ,కంభం జులై 7

ఎరువులు పురుగుమందుల షాపులను కంభం వ్యవసాయ అధికారి మహమ్మద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం కంభం పట్టణంలోని విత్తనాల షాపులకు సంబంధించిన స్టాకును ,ప్రిన్సిపల్ సర్టిఫికెట్లను, బిల్లు బుక్కులను పరిశీలించడం జరిగినది. విత్తనాల నాణ్యత పరీక్ష కొరకు మన గ్రోమోర్ సెంటర్,  బాలాజీ ఏజెన్సీ షాపు ల నందు ప్రతివిత్తనాలు శాంపిల్ సేకరించి ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపుతామని తెలియ జేశారు. డీలర్లు అందరూ రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని రిజిస్టర్లను బిల్లు బుక్ లను సక్రమంగా నిర్వహించాలని తెలియజేశారు. సక్రమంగా రికార్డు లు నిర్వహించక పోయిన, విత్తనాల నాణ్యత ప్రమాణాలు పాటించకపోయిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

## గార్ల పేట ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రాఘవాచారి

పొదిలి, పెన్ పవర్, జూలై 7

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని గార్ల పేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవాచారి అన్నారు సోమవారం నాడు మర్రిపూడి మండలం లోని గార్ల పేట ఉన్నత పాఠశాల కు చెందిన పలువురు ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారికి ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాఘవాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యాభివృద్ధి ధ్యేయంగా, అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుల సేవలు ఎంతో ప్రశంసనీయమని ఆయన కొనియాడారు అలాగే బదిలీపై వెళ్తున్న తోగుట్ల బిక్షాలు, శ్రీరామ్ మురళి, షేక్ గౌస్ బాషా, కోమటనేని అమరేశ్వరి, తాళ్లూరి రమాదేవిలను శాలువ లు, పూలదండలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ ప్రసాదరెడ్డి, స్వర్ణ శ్రీ



రమేష్, ఆదినారాయణ, ఖాదర్ బాషా, ఎస్ ఎం సి చైర్మన్ పి వెంకట మురళి బాబు తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




పొదిలి, పెన్ పవర్, జులై 7

పొదిలిలో సోమవారం నాడు ఎం ఆర్.పి.ఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పట్టణంలోని ఏబీ ఎం పాఠశాల వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ ల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం తో పాటు మాదిగ జాతి లో చైతన్యం నింపిన మేధావి, ఎస్సీ వర్గీకరణ సృష్టికర్త, వర్గీకరణ సాధకుడు, మాదిగ జాతి ముద్దుబిడ్డ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినం కూడా కావడం మరింత సంతోషదాయకమన్నారు అలాగే మందకృష్ణ మాదిగ బర్తడే కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ నాయకులు ముక్కర కిరణ్, వేల్పుల సురేష్, బూదాల బెంజిమెన్, తంగిరాల అఫిరస్, కరాటపు ఐజక్, ఆదిమూలపు రవి, సీనియర్ నాయకులు వేల్పుల నెహెమ్యా, గురజాల శాంత, గుంటకాని ఎలీషా, పి ఏసోబు, కే శ్యాంబాబు, గురజాల చక్రవర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు మండలం లో జండాలు ఆవిష్కరించిన ఎం.ఆర్.పి.యస్ నాయకులు

గిద్దలూరు పెన్ పవర్ జులై 7

ఎం.ఆర్.పి.యస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం.ఆర్.పి.యస్ ఉద్యమం ప్రారంభించి నేటికీ 31 సంవత్సరాలు పూర్తయిన సందర్బంగా , గిద్దలూరు మండలంలోని పలు గ్రామాలలో ఎం.ఆర్.పి.యస్ జెండాలు ఆవిష్కరణ చేశారు  . ఈ సందర్బంగా గిద్దలూరు ఎం.ఆర్.పి.యస్ ఇంచార్జ్ కొండెపోగు దేవ ప్రభాకర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసి ఎన్నో సామజిక అంశాలపై పోరాడి విజయం సాధించిన ఘనత మంద కృష్ణ మాదిగకు దక్కుతుందన్నారు. ఈ సందర్బంగా ఆ సంఘ నాయకులు మంద కృష్ణ మాదిగ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గిద్దలూరు మండలం లోని ముండ్లపాడు,  అంబవరము, కొమ్మునూరు, సంజీవరావు పేట  దేవానగరం, అంకాలమ్మ పల్లి, కృష్ణంశెట్టి పల్లి,పొదలకుంటపల్లి తదితర గ్రామాల్లో జండాలు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల ఎం.ఆర్.పి.యస్ అధ్యక్షులు కొమ్మునూరి వెంకటేశ్వర్లు, ఎంఇఎఫ్ అధ్యక్షులు సగినాల ప్రభాకర్, విజయ రాజు ఎం.ఆర్.పి.యస్ సీనియర్ నాయకులు పందిటి రజిని కుమార్, గుర్రం దానియేలు. బొప్పూరి ప్రసాద్, చెరుకుపల్లి లక్ష్మయ్య, పానుగంటి ఇశ్రాయేలు,మండల నాయకులు కొమ్మునూరి పెద్ద ఓబయ్య



వినుకొండ చిన్న, బొమ్ము ఇరిమియా, సందాల కాశయ్య, కొమ్మునూరి దానం,దాసరి కిరణ్, కాల్వ భాస్కర్, దండు ఆనంద్, కొమ్మునూరి అల్లూరయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.